# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



శనివారం 20 ఏప్రిల్ ,2024,పేజీలు 08

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్


ఉపాధిహామీ పనులను
## పకడ్బంధీగా నిర్వహించాలి
**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**




## పారదర్శకంగా రెండు నియోజకవర్గాల కు ఈవీఎంల కేటాయింపు
**- ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

లోకసభ ఎన్నికల నేపథ్యంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని రెండు నియోజకవర్గ వర్గాలకు సంబంధించిన ఓటింగ్ యంత్రాలను ఆయా కేంద్రాలకు తరలించడం జరుగుతుంది అని కలెక్టర్ వెంకటేష్, దోత్రే తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లా కేంద్రం కేంద్రంలోని వేర్ హౌస్ లో భద్రపరిచిన ఓటింగ్ యంత్రాలు అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి దాసరి వేణు ఆసిఫాబాద్ కాగజ్నగర్ రాజస్థా మండల అధికారులు లోకేశ్వరరావు సురేష్ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ఓటింగ్ పరికరాల కేటాయింపు జరిగిందని కలెక్టర్ తెలిపారు. ముందుగా రాండిమే షన్ నిర్వహించి అనంతరం కేటాయించిన ఈవీఎంలకు స్కానింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఆయా నియోజకవర్గాల కేటాయింపుల ప్రకారం ఆసిఫాబాద్ నియోజకవర్గానికి 391 బ్యాటింగ్ యూనిట్లు, 391 కంట్రోల్ యూనిట్ లు 448 వివి ప్యాడ్లు సిర్పూర్ నియోజకవర్గం నికి 352 బ్యాలెట్ యూనిట్లు 352 కంట్రోల్ యూనిట్లు 403 వివి ప్యాడ్లను కంటైనర్ల ద్వారా పోలీస్ బందోబస్తు మధ్య తరలించడం జరుగుతుందని చెప్పారు. ఆసిఫాబాద్ నియోజకవర్గా నికి సంబంధించినవి జిల్లా కేంద్రంలోని పి టి జి పాఠశాలలో సిర్పూర్ నియోజకవర్గం నికీ సంబంధించిన కాగజ్ నగర్ పట్టణంలో ని సెయింట్ క్లారెట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో



భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు దగ్గరవుతున్నడంతో పాటించాల్సిన నియమ నిబంధన లు మార్గదర్శకాలను అధికారులకు వివరించారు అధికారులు ఎన్నికల సిబ్బంది సమన్యాయంతో పనిచేయాలని సూచించారు పొరపాట్లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రచారాల ఖర్చులు నమోదు అర్గదర్శకాలను తెలియజేశారు. పోలింగ్ కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. ఓటర్లు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు ఎన్నికల విభాగం అధికారులు సిబ్బంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి
**- ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు డా. వివేకానంద్ రాజేంద్ర జదావర్**

**ఆసిఫాబాద్ 19,ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయనున్న రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు డా. వివేకానంద్ రాజేంద్ర జదావర్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని




ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎన్నికల ఖర్చుల వివరాల నమోదు, పర్యవేక్షణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ లోక్సభ ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా చేసే ప్రతి ఖర్చును తప్పనిసరిగా లెక్కించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై అంతే ఫిర్యాదులు, ప్రచారం కొరకు అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్ణీత సమయంలోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.


తరువాయి..5లో


## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత కొరకు కట్టుదిట్టమైన చర్యలు
**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల బ్యూరో,ఏప్రిల్19, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024 నేపథ్యంలో 002-పెద్దపల్లి (ఎస్.సి.). పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో గల మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు మొదటి ర్యాండమైజేషన్ పూర్తి అయిన ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్లను తరలించడం జరిగిందని, ఆయా సెగ్మెంట్ల పరిధిలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత కొరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల ఈ.వి.ఎం.గోదాము నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ప్రత్యేక ఉపపాలనాధికారి (ఎల్.ఎ., ఆర్తిఆర్) డి.చంద్రకళలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్ల సెగ్రిగేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.




తరువాయి..6లో


## అధికారులు తాగునీటి సమస్య ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
**- నిర్మల్ జిల్లా ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్**

**సోన్, ఏప్రిల్ 19 సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లాలో తాగునీటి సమస్య ఏర్పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. మండలంలోని గంజాల్ గ్రామాన్ని శనివారం సందర్శించి మిషన్ భగీరథ నీటి సరఫరా గురించి, తాగునీరు వాడకం గురించి,గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఎలాంటి తాగునీటి సమస్య రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, భగీరథ నీరు సరఫరాలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు.ఏ గ్రామంలోనైనా త్రాగునీటి సమస్యలు ఏర్పడితే అధికారులు వెంటనే స్పందించి, ఆ సమస్యలను నివృత్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామస్తులను మిషన్ భగీరథ నీరు ప్రతిరోజు వస్తున్నాయా,భగీరథ నీరు తాగుతున్నారా అనిఆరాతీశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజన్ హైమద్ డిపిఓ శ్రీనివాస్, డి ఎల్ పి ఓ రమేష్, ఎంపీడీవో సురేష్, ఎంపీవో షేక్ కలీం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వినోద్, గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ సెక్రటరీ సుర్జీత్ రెడ్డి, మాజీ సర్పంచ్ లావణ్య నవీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం 20 ఏప్రిల్ 2024

## ఉపాధిహామీ పనులను పకడ్బంధీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,19ఏప్రిల్, సూర్య మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా జిల్లాలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)బి.రాహుల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతిలతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎ.పి.ఓ.తో ఉపాధిహామీ పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న ఉ పాధిహామీ పనుల నిర్వహణలో భాగంగా ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని, వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా పని ప్రదేశాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలతో పాటు అవసరమైన మందులు, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని, వడదెబ్బకు గురైన బాధితులకు ప్రథమ చికిత్స అందించి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం / ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని తెలిపారు. ప్రతి ఉపాధికూలీలకు రోజుకు 2 రూపాయల 50 పైసల చొప్పున త్రాగునీటి కొరకు కేటాయించడం జరుగుతుందని,పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో జరుగుతున్న ఉపాధిహామీ పని ప్రదేశాలను తరుచుగా సందర్శించాలని, అవసరమైన ఏర్పాట్లను చేయాలని, జాబ్కార్డు వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. పనులకు హాజరయ్యే ఉపాధికూలీల హాజరు పట్టిక సాంకేతిక సహాయకులకు అందించాలని, నెలకు ఒకసారి రోజ్ గారి దివస్ కార్యక్రమం నిర్వహించాలని,7 రకాల రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని, పని ప్రదేశాలలో పని ప్రారంభించిన మొదటి వారంలోనే పని వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని, అధిక డిమాండ్ కలిగిన మొక్కలను నర్సరీలలో అభివృద్ధి చేసి, నాటి సంరక్షించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంజనీరింగ్ విభాగం అధికారులు అభివృద్ధి పనుల సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని, పనుల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీ కొరకు విద్యార్థినీ, విద్యార్థుల కొలతలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని, మెటీరియల్ వచ్చిన వెంటనే తయారు చేయడం జరుగుతుందని, సకాలంలో నాణ్యతతో కూడిన ఏకరూప దుస్తులు అందించే విధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులను ప్రోత్సహించాలని తెలిపారు. వేసవికాలం అయినందున జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు సైతం త్రాగునీటిని అందించడంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరు బావుందని, ఇదే విధంగా వేసవి పూర్తి అయ్యే వరకు కృషి చేయాలని తెలిపారు.గత శాసనసభ ఎన్నికలలో పంచాయతీ శాఖ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు నిర్వహించిన పాత్ర అభినందనీయమని,ఇదే తరహాలో లోకసభ ఎన్నికల నిర్వహణను బాధ్యతాయుతంగా నిర్వహించి, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,సిబ్బంది తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. లోకసభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ శాతాన్ని పెంపొందించేందుకు జిల్లాలో ఓటరు అవగాహన కార్యక్రమాలను ఈ నెల15 నుండి 21వ తేదీ వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వయస్సు అర్హత ఉండి ఓటరు జాబితాలో వివరాలు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి శాంతిఖని గనిలో సైకిల్ ర్యాలీ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:** మినిస్ట్రీ ఆఫ్ కోల్,తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆదేశానుసారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి కంపెనీ అన్ని ఏరియాల్లో ఏప్రిల్ 18వ తేదీ నుండి జూన్ 5వ వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. అందులో భాగంగా నేడు శాంతిఖని గనిలో




పర్యావరణ పరిరక్షణ కొరకు సైకిల్ ర్యాలీ షాఫ్ట్ నుండి ఫ్యాన్ హౌస్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఆర్. విజయప్రసాద్, గ్రూప్ ఇంజనీర్ బసవరాజు, మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, పిట్ ఇంజనీర్ రాంబాబు, బీఎం ఇంచార్జి ముస్తఫా, వెంటిలేషన్ అధికారి పూర్ణచందర్, సంక్షేమ అధికారి సత్యనారాయణ, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి తిరుపతి గౌడ్, గని అధికారులు, యూనియన్ నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి పలువురిరాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరిక

**లక్ష్మణ చందా,ఏప్రిల్ 19,సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 25 మంది నాయకులు పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, ఈటల శ్రీనివాస్, గంగాధర్



గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి శ్రీహరి రావు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో పడిగెల మహిపాల్ రెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, గుర్రం ముత్యం గ్రామ అధ్యక్షులు, నాగుల పోశెట్టి, పుట్టి నర్సయ్య, గన్ను సుధీర్ రెడ్డి, వన్నె ప్రవీణ్, ఎస్.కె. చాంద్ పాషా, పడిగెల రమేష్, అవునూరి శ్రీకాంత్, బెల్లం రవి, నాంపల్లి రాజేందర్, ఎండి. మజీద్, రేణి మురళి, గాదారి రవి, దేశ బోయిన రాజేశ్వర్, బట్టు నర్సయ్య, తాళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తో ఆత్రం జలపతిరావు మృతి

**సిరికొండ ఏప్రిల్ 19 సూర్య మేజర్ న్యూస్** వడదెబ్బతో ఆత్రం జలపతిరావు మృతి చెందిన ఘటన సిరికొండ మండల లోని పోచంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాంపేట్ గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది స్థానికులు వివరాలు ప్రకారం ఆత్రం జలపతిరావు (30) హర్కపూర్ గ్రామంలో మేస్త్రి పనికి కూలీలతో కలిసి పనులు చేశారు సాయంత్రం ఇంటి కి రాగానే వాంతులు విరేచనాలు అయ్యాయి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించే క్రమంలో ఆత్రం జలపతిరావు మరణించాడు అని కుటుంబ సభ్యులు తెలిపారు.



ఆత్రం జలపతిరావు (ఫైల్ ఫోటో)

## బెల్లంపల్లి పంచముఖి ఆలయంలో ధ్వజ స్తంభం ప్రతిష్టాపన

**బెల్లంపల్లి, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి పంషీర్ నగర్ బస్తీలో శుక్రవారం రోజున పంచముఖి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం హైదరాబాద్ నుండి 8 మంది వేద పండితుల ఆధ్వర్యంలో హోమ కార్యక్రమం పూర్తిచేసుకుని ఉదయం 10:30 గంటలకు ధ్వజస్తంభం



ప్రతిష్టించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఆనంద్ లోయ, పింటు లోయ, ఆలయ అర్చకులు మల్లోజుల విజయ శర్మ, ధ్వజ స్తంభం దాత రాగం శెట్టి సత్యనారాయణ, అన్న దాత చిప్ప మనోహర్,పంచముఖి ఆలయ కమిటీ సభ్యులు పిని రెడ్డి లక్ష్మణ రావు,ఇందూరి ప్రభాకర్ పటేల్,దెబ్బేటి రమేష్ పటేల్,కుంభాల రాజేష్,కోయిల్ కార్ గోవర్ధన్,పెరుమాండ్ల రాజశేఖర్,ఇందూరి శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అరిగెల

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్** మండలంలోని కౌటగూడా గ్రామంలో గత రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో నష్టపోయిన గెడం లక్ష్మణ్ కుటుంబాన్ని బిజెపి సీనియర్ నాయకుడు,జడ్పీటిసి ల ఫోరం జిల్లా అధ్యక్షులు అరిగెల నాగేశ్వరావు శుక్రవారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆకుటుంబానికి తన వంతుగా ఆర్థికసహాయాన్ని



అందచేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో నష్టపోయిన గేడం లక్ష్మణ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు వీరివెంట మాజి సర్పంచ్ లక్ష్మణ్,మాజి ఉపసర్పంచ్ సురేష్,తదితరులు ఉన్నారు.

## కోరిన కోర్కె తీరిన అనంతరం ముడుపు విప్పిన ఎంఎల్ఏ అభిమాని

**కడెం,ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్ :** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో శుక్రవారం దుర్గామాత ఆలయం వద్ద గతంలో ఎమ్మెల్యేగా వేడమ బొజ్జు గెలవాలని కోరుతూ బొజ్జు వీరాభిమాని ముస్కు రాజేందర్ రెడ్డి కట్టిన ముడుపును విప్పడం జరిగింది.ఈ సందర్భంగా ముస్కు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ముస్కు రాజేందర్ రెడ్డి అమ్మవారికి బోనం సమర్పించి ముడుపుని విప్పిన , ఆనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోదాసు రాజన్న, బొంగు గంగాధర్ గౌడ్,మాదాసు రాజేశ్వర్,గోస్కుల మల్లేష్,పడాల లింగన్న, ఆకుల లచ్చన్న,ముసుకు దేవ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోడం నగేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**బోథ్ ఏప్రిల్ 19,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ బిజెపి పార్లిమెంట్ అభ్యర్థి గొడం నగేష్ గెలుపుకోసం బోథ్ మండలం లోని నిగిని కంటేగావ్ బాబేర గ్రామాలలో ప్రచారం చెయ్యడం జరిగింది. ప్రచారంలో భాగంగా



నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల ప్రజలకు వివరిస్తూ రాబోవు పార్లిమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకి ఓటు వేసి బిజెపి అభ్యర్థి గోడం నగేష్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సాకటి దశరథ్, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ జి.వి రమన, మండల అధ్యక్షులు బోర్ రవీందర్ మాజీ మండల అధ్యక్షులు సుభాష్ సూర్య, జిల్లా నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే చట్టం పేరిట ఆదివాసుల అస్తిత్వాన్ని ప్రశ్నిస్తున్న బిజెపి

**-ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కోమరం కోటేశ్వర్**

**బోథ్ ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీల అస్తిత్వం, సంస్కృతి సాంప్రదాయాలు కాపాడబడాలంటే ఆదివాసి హక్కులు పేసాచట్టం ఉండాలంటే, అటవీ హక్కులు కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని



ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కోంరం కోటేశ్వర్ ఆదివాసులకు పిలుపునిచ్చారు.బోథ్ మండలంలోని పట్నాపూర్, ఇస్సర్పల్లి, నక్కలవాడ, రేండ్లపల్లి, కొత్తపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో పర్యటించి ఆదివాసులతో వారి సమస్యల అడిగి తెలుసుకున్నారు బిజెపి అధికారంలోకి వస్తే ఆదివాసులను కాపాడుతున్న చట్టాలను నిర్వీర్యం చేస్తుందని, ఆదివాసులను అడవుల నుండి వెళ్లగొట్టే నూతన ఫారెస్ట్ చట్టాన్ని తీసుకువచ్చి ఒకే దేశం ఒకే చట్టం పేరిట ఆదివాసుల అస్తిత్వాన్ని ప్రశ్నిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని మొదటిసారి ఆదిలాబాద్ చరిత్రలోనే ఆదివాసీ మహిళలకు పార్లమెంట్ అభ్యర్థిగాకాంగ్రెస్ పార్టీ కేటాయించిందని ఆత్రం సుగుణకి ఓటు వేసి పార్లమెంటుకు పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఇచ్చోడ వైస్ ఎంపీపీ జలాద్ జాకు, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, డి రాంచందర్ ఆదివాసి గ్రామ పట్టేళ్ళ, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేపు ఆంజనేయస్వామి శోభాయాత్ర

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

హనుజ్జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21న (ఆదివారం) పట్టణంలో ఆంజనేయస్వామి శోభాయాత్రను నిర్వహించనున్నారు. మండలంలోని హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు, ప్రముఖులు ఈ శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమత్ కృపకు పాత్రులు కాగలరని మనవి. ఉదయం 7 గంటలకు స్థానిక శిరిడి సాయి మందిరం నుండి ప్రారంభమై పట్టణ ప్రధాన వీధుల గుండా ఈ శోభాయాత్ర కొనసాగుతుందని ఆలయ కమిటీ ప్రకటించింది.

## గిరిజన విద్యార్థులు ప్రపంచానికి ఆదర్శంగ నిలవాలని

**- త్రిదండి చిన్న జీయర్ స్వామి - విద్యార్థులకై కళాశాల ప్రారంభం - సీతారామ స్వామి ఆలయ ప్రారంభం అనంతరం ప్రత్యేక పూజలు**



**కడెం,ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన అల్లంపల్లి గ్రామంలో శ్రీ సీతారామస్వామి వారి ఆలయం,జియర్ గురుకులంలోని జూనియర్ కళాశాలను త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారామ స్వామివారి ఆలయంలో చిన్న జీయర్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ గోష్టి ప్రసాదాలను



అందజేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి తర్వాత ఉన్నత చదువులు చదవాలని ఇంటర్ కళాశాలను ప్రారంభించామన్నారు. అల్లంపల్లి గ్రామంలో స్థానిక నాయకులు, భక్తుల కోరిక మేరకు సీతారామ స్వామి వారి ఆలయం నిర్మించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ప్రపంచానికి ఆదర్శంగ నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రాస్మ యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించి, విద్యార్థులకు సబ్జెక్టులతో పాటుగా వ్యక్తిగత విలువలు నేర్పించాలని ట్రాస్మా నాయకులను కోరారు. ఈ వేడుకలకు హాజరైన భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఖానాపూర్ ఎంఎల్ఎ బొజ్జు పటేల్,అశ్వరావ్ పేట్ ఎంఎల్ఎ ఆది నారాయణ,ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, పలువురు వివిధ మండలాల నాయకులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐదు లక్షల 17వేల నగదు పట్టివేత

**నేరడిగొండ ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని శుక్రవారం ఒకే రోజున వేరువేరు వ్యక్తుల వద్ద నగదు పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే. నేరడిగొండ మండల కేంద్రంలోని శుక్రవారం రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఫ్లాగ్ స్కార్డ్ తనిఖీలో భాగంగా గ్రామము. డిగ్రేస్ . జిల్లా యవత్ మాల్ కు చెందిన. జాదవ్ పృథ్వి ప్రకాష్ వద్ద 267000 రూపాయల నగదును ఎటువంటి పేపర్స్ లేని కారణంగా సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా,నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం శాంతినగర్కి చెందిన అంకర్ రవికుమార్. వద్ద 250000 , రూపాయల నగదును ఎటువంటి పేపర్స్ లేని కారణంగా సీజ్ చేయడం జరిగింది మొత్తం. నగదు 5,17,000 పట్టుకోవడం జరిగింది అని నేరడిగొండ మండల స్థానిక ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఫ్లైన్స్ కార్డ్ కార్డ్ టీం అధికారులు. స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ మండలము అంకుశపూర్ గ్రామానికి చెందిన మేంగ్రే గౌరీబాయి వయసు (36 ) శుక్రవారం రోజున ఉదయం 8 గంటల ప్రాంతంలో తన భర్త తిరుపతి గత కొన్ని రోజుల నుండి వేధింపులకు గురి చేస్తున్నాడని, తనను నిన్న గొంతు పిసికి కడుపులో తన్నాడని ఆ వేధింపులు తాళలేక గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసినది, వెంటనే తనను ఆసిఫాబాద్లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడి నుండి కాగజ్ నగర్ లోని షణ్ముఖ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు తదుపరి అక్కడి నుండి మంచిర్యాల మాక్స్ కేర్ ఆస్పత్రి తరలించగా నిన్న రాత్రి 9 గంటలకు చికిత్స పొందుతూ చనిపోయినది, మృతురాలు తల్లి పుంజుబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త ఆయన మింగే తిరుపతి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

## సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంపులకు దరఖాస్తు ఆహ్వానం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు మే 1నుండి 31 వరకు కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని కొమరం భీం ఆసిఫాబాద్ డివైఎస్ఓ. రమాదేవి తెలిపారు, శిక్షణ శిబిరాల కోసం సీనియర్ క్రీడా కారులనుండి దరఖాస్తు కోరుచున్నాము, ఆసక్తి ఉన్న సీనియర్ క్రీడా కారులు పి డి, పి ఈ టీ, లు ఈ నెల 25 లోపు డివైఎస్ఓ. కార్యాలయంలో మీ యొక్క అప్లికేషన్ క్రీడా సర్టిఫికెట్లు తో దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటన తెలిపారు. వివరాలకు 80080 90626 సంప్రదించగలరు.

## డిప్లొమా కోర్సులలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా సంక్షేమశాఖ అధికారి భాస్కర్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

2024-25 విద్యా సంవత్సరానికి గాను శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థ - హైదరాబాద్లో 3 సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులలో ప్రవేశం కొరకు బాలికల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన / నిరుపేద కుటుంబాలకు చెందిన / అణిచివేతకు గురైన / దివ్యాంగ బాలికల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులలో 60 సీట్ల చొప్పున మొత్తం 240 సీట్లు అందుబాటులో ఉన్నాయని, 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండి తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలికలు, తల్లి/తండ్రి ని కోల్పోయిన నిరుపేద బాలికలకు ప్రతి కోర్సులో 70 శాతం, దివ్యాంగులకు 3 శాతం రిజర్వేషన్తో సీట్ల కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎంపికైన బాలికలకు ఉచిత విద్యతోపాటు వసతి కల్పించడం జరుగుతుందని, దరఖాస్తు తో పాటు కులం, ఆదాయ (అనాథ బాలికలు మినహా), మరణ దృవీకరణ పత్రం, బోనఫైడ్, ఎస్. ఎస్. సి., మెమో జతపరిచి సమర్పించాలని తెలిపారు. కోర్సులలో ప్రవేశం కొరకు సంబంధిత బాలికలు తమ దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని సబ్ జైలు సమీపంలో గల బాలరక్షా భవన్ (జిల్లా బాలల పరిరక్షణ విభాగం)లో గల జిల్లా బాలల సంరక్షణ విభాగంలో మే 20వ తేదీ లోగా అందజేయాలని, ఇతర వివరాలను 9491460658లో సంప్రదించవచ్చని తెలిపారు.

## అఖండ చాలీసా పారాయణం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ దీక్ష స్వాములు గురువారం రాత్రి అఖండ చాలీసా పారాయణాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు వజ్జల శిరీష్ శర్మ సంకల్ప పూజలు చేసి ప్రారంభించారు. హనుమజ్జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈ ఆలయంలో జరుగుతున్న భక్తి కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యెయక్రమాన్ని చేపట్టారు. దీక్షాస్వాములు పాల్గొనగా సామూహికంగా పారాయణము నిర్వహించారు. అనంతరం మంగళహారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు .ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుండా వెంకన్న, కోశాధికారి పిన్న వివేక్, కమిటీ ప్రముఖులు రాధాకృష్ణ చారి, రాజు, శ్రీనివాస్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలి

## - జిల్లా వామపక్ష పార్టీ నేతల పిలుపు




**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్ :**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకొనుటకై శుక్రవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సీపీఐ ,సీపీఎం,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లాలోని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తిరుమల లాడ్జిలో జిల్లా సదస్సు జరిగింది. ఈ జిల్లా సదస్సు సందర్భంగా నాలుగు పార్టీలకు సంబంధించిన జిల్లా నేతలు దుర్గం దినకర్,జగజంపుల తిరుపతి , ఎం. సత్యనారాయణలు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డి. చాంద్ పాషాలి మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అన్ని రంగాల్ని నాశనం చేసిందని, మతోన్మాద విధానాల్ని ముందుకు తెస్తూ మత విభజన రాజకీయాల్ని చేస్తూ రాజ్యాంగ వ్యవస్థల్ని ప్రజాస్వామ్య విలువల్ని నాశనం చేస్తూ పరిపాలన కొనసాగించిందని,బడా పెట్టుబడిదారులు ఆదాని అంబానీలకు దేశంలో ఉన్న 25 మంది బడా కార్పొరేటు శక్తులకు వ్యాపారులకు దేశ సంపదను కట్టబెట్టిందని,అన్ని రంగాలను ప్రైవేటు పరం చేసిందని,ఉద్యోగ భద్రతను లేకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని,80 శాతం నిరుద్యోగ యువత ఇవాళ దేశంలో ఉద్యోగాలు లేక వారి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందనిఆవేదనతోనిరాశతో ఉన్నారని,మరొకసారి అధికారంలోకి రావడానికి మోడీ ప్రభుత్వం అనేక రకాలుగా ఎత్తుగడలతో,తప్పుడు హామీలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇస్తుందని,మత రాజ్యాంగాన్ని మనువాద రాజ్యాంగాన్ని, తీసుకురావడం కోసం అనేక రకాల ప్రయత్నాలు చేస్తుందని, మధ్య యుగాలనాటి బానిస వ్యవస్థను తీసుకురావడం కోసం రాజ్యాంగాన్ని మారుస్తామని దుర్మార్గమైనటువంటి పద్ధతులకు పాల్పడుతుందని, ఇవాళ దేశంలో కార్మికులు, రైతులు,కూలీలు, యువత ఏ రంగంలో చూసిన అన్ని రంగాలను పట్టించుకోకుండా నిర్వీర్యం చేసే దిశగా 10 సంవత్సరాల పరిపాలన కొనసాగిన తీరు దుర్మార్గమైనది. మరొకసారి ఓట్లు దండుకోవడానికి ఎన్నికల ఎజెండాలో భాగంగానే అయోధ్య విషయాన్ని రాముడు విషయాన్ని ముందుకు తెచ్చిందని,గత ఎన్నికలకు ముందు పులువామా దాడులను వాడుకొని సైనికులను బలి చేసిందని, ఇవాళ మరొకసారి మోసం చేయడానికి రాముడు పేరును ముందుకు తెచ్చి ఈ దేశానికి రాముడే శ్రీరామరక్ష ఇవాళ ప్రజల బలహీనతలను మూఢనమ్మకాలను ఆసరాగా చేసుకుని పరిపాలన చేయడానికి ముందుకు వస్తున్న బిజెపిని దానికి అనుకూలంగా ఉన్న శక్తులను వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు రూపంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిపిఐ సభ్యులు ప్రశాంత్ , దోనజి , సాగర్ , సిపిఎం జిల్లా నాయకులు గొడిసెల కార్తిక్ , టిఖనంద్ , మాలశ్రీ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రత్నం పోషన్న , లచ్చన్న , పొశం , శ్రీనివాస్ , తిరుపతి , మల్లన్న , అరుణ మరియు వామపక్ష పార్టీల నాయకులులి తదితరులు పాల్గొన్నారు .

# అసత్య ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు

**పెంచికల్పేట్,19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్ :**
పెంచికల్పేట్ మండలంలోని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ



నాయకులు మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పై , సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ పై ,మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పై అసత్యపు ఆరోపణలు చేసిన పాల్వాయి హరీష్ బాబు పై స్థానిక పెంచికల్ పేట పోలీస్ స్టేషన్‌లో మండలం కాంగ్రెస్అ ధ్యక్షుడు బోయిరే బండు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎదుటి వ్యక్తుల పై ఆరోపణలు చేసేటప్పుడు నిజామ అబద్దమా తెలుసుకొని మాట్లాడాలని అసత్య మాటలు మాట్లాడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పెంచికల్ పేట మండల మాజీ సర్పంచ్ లు జాజి మొగ్గ శ్రీనివాస్, ఉపాసి సంజీవ్, నాయకులు చౌదరి తిరుపతి, సాజీత్ చౌదరి బండు తదితరులు పాల్గొన్నారు.

# ఫాసిగాంలో పూలజీ బాబా ధ్యాన కేంద్రం లేదు



**జైనూర్ ఏప్రిల్ 19 సూర్య మేజర్ న్యూస్**
రెబ్బెన మండలం పాసిగంలో సద్గురు పూలజీ బాబా జ్ఞాన కేంద్రం లేదని పులాజి బాబా ముఖ్య సంస్థాన్ పాట్నాపూర్ అధ్యక్ష ఇంగ్లిడే కేశవ్ దాదా ఖండిచారు. ఆయన శుక్రవారం పట్నాపూర్ లోని సిద్దేశ్వర సంస్థన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రెబ్బెన మండల్ పాసిగాం గ్రామంలో భీమ్రావు బాబా ఆశ్రమంనీ పూలాజి బాబా ధ్యాన కేంద్రం అనుడు సరి కాదని అన్నారు. ఆ గ్రామంలో పూలాజి బాబా ధ్యాన కేంద్రం లేదు అని ఆయనతోపాటు కమిటీ సభ్యులు పండించారు. పులాజి బాబా ధ్యాన కేంద్ర0 పేరట ఒక ఛానల్‌లో వార్త రావడం సరికాదని అన్నారు. అక్కడ బాలుని జరిగిన మృతి ఎలాంటి సంబంధం లేదని, బాలుని మృత్యువాతపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని అన్నారు ఇలాంటి తప్పుడు సమాచారం ప్రచురించడం సరికాదని సిద్దేశ్వర సంస్థాన్ అధ్యక్షులు కేశవ్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిద్దేశ్వర సంస్థాన్ కమిటీ కార్యదర్శులు, కమిటీ సభ్యులు దుర్రే సుభాష్, మగాడె ప్రకాష్, దాదా రావు, చికాకర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నాణ్యమైన పరికరాలు అందించాలి




**శ్రీరాంపూర్, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్పి1 గనిలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గని ఫిట్ కార్యదర్శి దాడి రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయుసి రాష్ట్ర అధ్యక్షుడు,శాశ్వత వేజ్ బోర్డు సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో నాసిరకమైన పనిముట్లను యాజమాన్యం అందిస్తుందని దీనివల్ల కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. నాసిరకమైన పనిముట్లను అందించి యాజమాన్యం ఉత్పత్తి సాధించాలని కార్మికులపై ఒత్తిడి చేస్తుందన్నారు, సర్వే ఆఫ్ అయినా ఎస్డిఎల్ యంత్రాలను నడిపిస్తూ కార్మికులపై పని భారం, ఎస్డిఎల్ లో వాడే ఆయిల్స్ నాసిరకంగా ఉండడం ద్వారా ఆపరేటర్లకు ఇబ్బంది అవుతుందన్నారు. అదేవిధంగా ప్రతి ఏటా కార్మికులకు ఇవ్వవలసిన క్యాటగిరి ప్రమోషన్లను ఇక్కడి యాజమాన్యం ఎన్నికల కోడ్ పేరుతో నిలిపివేసిందన్నారు, సింగరేణిలో ఏ డివిజన్లో లేని ఎన్నికల కోడ్ ఇక్కడే ఉందా అని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు కార్మిక సంఘంగా కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల హక్కుల సాధనకై ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు. భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం గుర్తింపు కార్మిక సంఘం గా తీసుకునే పోరాటాలలో కార్మికులందరూ భాగస్వామ్యమై హక్కుల సాధనకై పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య, ముసుకే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా, ఫిట్ కార్యదర్శి దాడి రాజయ్య, మైనింగ్ స్టాఫ్ నాయకులు మారుపెల్లి బాబు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ సహాయ కార్యదర్శి కామెర వేణు, వైస్ ప్రెసిడెంట్ అనంతరెడ్డి, కాదం శంకర్, శ్రీనివాస్, అక్బర్, వెంకటేష్, వంశి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి మహాసభ గోడ ప్రతుల ఆవిష్కరణ

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:**
ఐఎన్టియుసి మహాసభ గోడ ప్రతులను శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబులో శుక్ర వారం ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ ,శాశ్వత వెజ్ బోర్డు సభ్యుడు , స్టేట్ మినిమం వేజెస్ కార్పొరేషన్ చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీన గోదావరి ఖని బృందావన్ గార్డెన్ లో ఐఎన్టియుసి మహాసభ నిర్వహించడం జర్గుతుందని ఈ సభకు యూనియన్ జాతీయ అధ్యక్షుడు సంజీవ రెడ్డి పాల్గొనగా ముఖ్య అతిథులుగా ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ రావు, ప్రత్యేక ఆహ్వానితులుగా కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. మహాసభ లో యూనియన్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవర్చుట, సింగరేణి భవిష్యత్తు పై, నిరుద్యోగ పరిష్కారం కోసం పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు, నూతన బొగ్గు బావుల ఏర్పాటు కొరకు, కోల్ బ్లాక్ లా కేటాయింపు పై, కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలపై చర్చ కార్యక్రమం చేయడం జరపబడుతుందని తెలిపారు శ్రీరాంపూర్ డివిజన్ కేంద్ర బ్రాంచ్ ఏరియా పిట్ నాయకులు, కార్యకర్తలు,కార్మికులు పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా యూనియన్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు, ఎస్ ఆర్ పి త్రీ ఫిట్ సెక్రటరీ పెట్టం శ్రీనివాస్, నాయకులు గరిగే స్వామి,భీమ్ రావు, కళావేణ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



## లోక్ సభ ఎన్నికల కోడ్‌లో బాగంగా

# మద్యం, డబ్బు అక్రమ రవాణా పై నిఘా ఉంచాలి

**- నమోదు అయిన ప్రతి కేసులో సాక్ష్యాలను సేకరించి పారదర్శకంగా విచారణ చేపట్టాలి - నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా ఎస్పీ సురేష్ కుమార్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల కోడ్‌లో బాగంగా జిల్లాలో,సరిహద్దులో మద్యం, నగదు అక్రమ రవాణా పై నిఘా ఉంచి పట్టుకోవాలని, ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదు అయిన ప్రతి కేసుల్లో సాక్ష్యాలను సేకరించి పకడ్బందీగా విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో సర్కిల్ వారిగా జిల్లా ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేర సమీక్షలో ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన కేసులలో అరెస్ట్ పెండింగ్‌కు గల కారణాలను తెలుసుకొని, అవసరమైన చర్యలు చేపట్టి అరెస్టు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. నమోదు అయిన కేసులలో కొన్ని కేసులు ఇంకా యుఐలో ఉండటానికి డిఎన్ఏ ,ఎఫ్ఎస్-ఎల్, మెడికల్ రిపోర్ట్స్ ను పెండింగ్ ఉంచకుండా వెంటనే తీపించుకొని కోర్టు లో చార్జ్ షీట్ వేయాలని సూచించారు. కేసులలో విచారణలో అవసరమైన క్లూస్ ను,ప్రతి సాక్ష్యాన్ని సేకరించాలని ఆదేశించారు. కేసుల విచారణకు సంబందించి ప్రతి అంశం పేపర్‌లో పొందుపరచి రికార్డు చేసి ఉండాలని అన్నారు. మిస్సింగ్, ప్రాపర్టీ ,రోడ్డు ప్రమాదాల కేసుల ఫైల్స్ ను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలపై పలు ఆదేశాలు జారీ చేశారు .పోలీస్ స్టేషన్ ల వారిగా ప్రతి కేసు ఫైల్ ను పరిశీలించి వాటికి అవసరమైన క్లూస్ ను సేకరించుట, రిపోర్ట్‌లు పెండింగ్ లేకుండా తెచ్చుకొనుట గురించి, స్టేషన్ రికార్డ్స్ అప్డేట్ చేయుట గురించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలియజేసారు. జిల్లాలో మరియు జిల్లా సరి హద్దులో మద్యం, నగదు అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందీ నిఘా ఉంచి పట్టుకోవాలని, చెక్ పోస్టు లలో నిరంతర తనిఖిలు చేయడం తో పాటు నది తీరా ప్రాంతాలలో బ్లూ కోల్ట్ సిబ్బంది తో నిఘా పెంచాలని ఆదేశించారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేసి సీజ్ చేసిన నగదును డిస్ట్రిక్ట్ రిడ్రీసల్ కమిటీకి అప్పగించాలని తెలిపారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు. గ్రామాలలో సిబ్బంది రెండు రోజులకు ఒక సారి తిరుగుతూ గ్రామ సమచారం తో పాటు అక్రమ రవాణ పై నిఘా ఉంచాలని అన్నారు. నేర నియంత్రణకు, నేర చేదనకు ఎంతగానో ఉపయోగ పడే సిసికెమారాలను నేను సైతం,కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలియజేసి గ్రామాలలో, పట్టణ కాలనీలలో ప్రజలతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టి వాటి నీ ఏర్పాటు చేసుకునే విదంగా ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. అలాగే బాల్య వివాహాలు, సైబర్ నేరాలు ,డ్రగ్స్ ఎలోప్మెంట్ కేసులపై కమ్యూనిటీ ప్రోగ్రామ్ లు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయలని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి ఫ్రిజ్ అయిన ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్‌లో ఉంచి కోర్టు అనుమతీ ద్వారా భాదితులకు అందజేయలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో ఎంట్రీ చేయలని, రోజు వారిగా సిబ్బంది విధులను రికార్డ్ చేసే జనరల్ డైరీ ను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ప్రాపర్టీ కేసుల చేదనకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ,వాటికి అవసరమైన అన్ని రకాల క్లూస్ ను సేకరించి త్వరగా చేసించాలని అన్నారు. నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. గంజాయి మొక్కలను పెంచిన, స్వీకరించిన, రవాణా చేసిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టడం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రభాకర్ రావు, అసిఫాబాద్ డి.ఎస్పీ సదయ్య, కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్‌ల సీఐ లు, ఎస్సైలు , ఆర్ ఐ లు, డిసి ఆర్బి, ఐటీ, విభాగాల ఎస్సై లు,డిపిఓ సిబ్బంది ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## అంకుశం గ్రామపంచాయతీ గోండు గూడ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్స్

**- ముఖ్యఅతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతర స్వామి**



**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలం అంకుశం గ్రామ పంచాయతీలోని గోండుగుడా గ్రామంలో క్రీ. శే. కుర్సెంగు లక్ష్మణ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఏప్రిల్ 14 నుంచి కొనసాగుతుంది. శుక్రవారం రోజున సెమీఫైనల్ మ్యాచ్ లో పోచంపల్లి టీం బోయపల్లి టీం లు, తలపడగా పోచంపల్లి టీం విజయం సాధించి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గెలుచుకుంది. సేమి ఫైనల్ లో ఆడుతున్న చౌటపల్లి మరియు అంకుశం గ్రామాల టీంలను టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి ముఖ్య అతిథిగా హాజరై టీం లను పరిచయం చేసుకొని, టాస్ వేసి ప్రారంభించారు. తదుపరి రేపు ఫైనల్ టోర్నమెంట్ ఆడనున్నారు. సెమీఫైనల్ సాధించిన వారికి టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి చేతుల మీదగా బహుమతి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బెల్లంపల్లి మండల ఉపాధ్యక్షులు సంకూరి శంకర్ మరియు మాజీ గ్రామ సర్పంచ్ ఇండ్ల మొగిలి, సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, శ్రీనివాస్, వంశీకృష్ణ, మరియు గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వాంకిడి టోల్ ప్లాజా చెక్ పోస్ట్ వద్ద రూ.71 వేలు 500/- పట్టివేత

**వాంకిడి, ఏప్రిల్ 19,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలోని టోల్ ప్లాజా వద్ద ఉదయం వాహనాలు తనిఖీలు చేస్తుండగా సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 71 వేలు 500/- నగదును పట్టుకున్నట్లు వాంకిడి ఎస్సై సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర లోని గడ్చిరోలికి చెందిన గొడిసెలవార్ నరేందర్ కారులో వాహనంలో సిద్దిపేట వైపు వెళ్తుండగా అతని వద్ద నుంచి రూ. 71 వేలు 500/- పట్టుకున్నామన్నారు. సరైన ఆధారాలు లేని కారణంగా నగదును సీజ్ చేసి ఎఫ్.ఎస్.టి టీం కు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ.గంగన్న,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి

**- ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు డా. వివేకానంద్ రాజేంద్ర జదావర్**

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్. పి. సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమాలని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్,వీడియో పరిశీలన,అకౌంటింగ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్,సి- విజిల్ యాప్‌ల ద్వారా ఇప్పటివరకు 14 ఫిర్యాదులు అందాయని, ఎన్నికల నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎన్నికలలో చేయు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని తెలియజేయడం జరిగిందని, ప్రత్యేక బృందాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో 4 అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు, 2 అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 46 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 56 షాడో పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఎస్. పి. మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో భాగంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వినియోగించే నగదు, మద్యం, కానుకల తరలింపును నియంత్రించే విధంగా తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఈ తనిఖీలలో 1 కోటి 70 లక్షల 40 వేల రూపాయలు సీజ్ చేయడం జరిగిందని, చెక్ పోస్టుల వద్ద ఎల్లవేళలా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ డి.ఎస్.పి.లు సదయ్య, కరుణాకర్,ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత కొరకు కట్టుదిట్టమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయించడం జరిగిందని, ఈ.వి.ఎం.



గోదాము నుండి వి.వి. ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను శాసనసభ నియోజకవర్గాలకు తరలించడం జరిగిందని, ఆయా నియోజకవర్గాలలోని స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచి 24 గంటల పాటు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమాలు ఉంటాయని, ఈ క్రమంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లాలోని 002 – చెన్నూర్ (ఎస్.సి.),003–బెల్లంపల్లి (ఎస్.సి.),004–మంచిర్యాల నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా నియోజకవర్గాలకు గాను 125 శాతంతో 1



వేయి 15 బ్యాలెట్ యూనిట్లు, 125 శాతంతో 952 కంట్రోల్ యూనిట్లు, 139 శాతంతో 1 వేయి 31 వి.వి. ప్యాట్లను కేటాయించడం జరిగిందని, పోలింగ్ రోజును ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచార సంబంధిత అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న తరువాత నిర్ణీత సమయంలోగా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, ప్రచారంలో భాగంగా వినియోగించే ప్రతి అంశానికి సంబంధించి ధరల పట్టిక ప్రకారం లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల తహశీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె ప్రజలకు అన్ని ఏర్పట్లు చేస్తాం

**- తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అధికారి జీవన్ పాటీల్**

**గుడిహత్నూర్,ఏప్రిల్ 19 మేజర్ సూర్య న్యూస్**

గ్రామీణ ప్రాంతాలకు అధికారులు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలు తీర్చాలని తెలంగాణ ప్రభుత్వ జిల్లా ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆదేశించారు. గుడిహత్నూర్ మండలంలో దొంగ్రగావ్, తోషం తాండ, గ్రామాలలో పర్యటించిన స్టేట్ సెక్రటరీ జీవన్ పటేల్ పర్యటించారు. వాళ్ళ సమస్యలను అడిగి





తెలుసుకున్నారు వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు ప్యూరిఫై అయి వస్తున్నాయని దీనిపై అపోహలు చెందద్దని ప్రతి ఒక్కరు దీని తాగునీటికి వాడుకోవాలని కోరారు. మిషన్ భగీరథ నీళ్లు ఏ గ్రామాలకైతే సరఫరా కావు వాటిని ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వేయాలని అదేవిధంగా అందరి గ్రామాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో పంచాయతీ బోర్వెల్స్ ద్వారా నీటి సరఫరా అవుతున్న గ్రామాల్లో మీ నెలలో అడుగంటి బోర్లను గుర్తించి ప్రజల కోసం వ్యవసాయ బోర్లులను అద్దెకు తీసుకోవడం ద్వారా మరియు పంచాయతీ ట్యాంకర్లు అవసరమైతే ప్రైవేటు టాంకర్ల ద్వారా కూడా తాగునీటి సరఫరా చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. ఆయన వెంట అసిస్టెంట్ కలెక్టర్ వికాస్ మహతో, మిషన్ భగీరథ ఎస్సి సురేష్, ఈ ఈ చంద్రమోహన్, నీటిపారుదల ఎస్సి ఈ విట్టల్, డిఎల్పిఓ ఫణిదర్, ఎంపీడీవో, అబ్దుల్ హై ఎంపీఓ సుధీర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు కుమార్ మోతిరాం,జాదవ్ దిప్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన ఉపాధ్యాయులు

**కడెం,ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

లింగాపూర్ ఉన్నత పాఠశాలలో బయాలజీ విద్యా వాలంటీర్ గా పనిచేస్తున్న మంద కావ్య వాళ్ళ నాన్న మంద పోశెట్టి ఇటీవల మరణించడం జరిగింది .నిరుపేద కుటుంబం కావడంతో ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కలిసి 14000 రూపాయల ఆర్థిక సహాయం ను శుక్రవారం రోజున కావ్య క అందించడం జరిగింది.. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బచ్చు వెంకటరమణ, కె.శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**....అలరించిన చిన్నారుల ఆట పాట**




**శ్రీరాంపూర్, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణంలోని నారాయణ స్కూల్లో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అలరించాయి. శుక్రవారం సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రీ ప్రైమరి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. చిన్నారులు ప్రత్యే దుస్తులు (రోబ్స్) ధరించడంతో అందరిని ఆకట్టుకున్నారు. అతిథులు మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, పాఠశాల ఏజీఎం అనం చైతన్యరావు, ప్రిన్సిపల్ మామిడిశెట్టి కవిత లకు చిన్నారులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ప్రీ ప్రైమరి వైస్ ప్రిన్సిపల్ ప్రవంతి స్కూల్ ప్రగతి నివేదికను అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, గొప్ప పేరు ప్రఖ్యాతులు, 45 సంవత్సరాల చరిత్ర కలిగిన పాఠశాలలో చదవడం గర్వంగా భావించాలన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డి సంగిత రావు, జోనల్ కో ఆర్డినేటర్ రవళి ప్రియ, హైస్కూల్ డిన్ వెంకటస్వామి, ఏఓ సంతోష్ కుమార్, అమల, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో రాజ్ వీర్

**నేరడిగొండ ఏప్రిల్ 19,సూర్య మేజర్న్యూస్**

మండలంలోని గుత్పల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పనులలో భాగంగా రోజ్ గార్ దివస్ సంవత్సరంలో మొదటిసారి ప్రతినెల శుక్రవారం పని జరిగే స్థలంలో ఉపాధి హామీ కూలీల సమక్షంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం



జరుగుతుందని, కూలీలకు ఎటువంటి సమస్యలైనా ఉంటే ఆ సమస్యను స్వీకరించి పై అధికారులకు నివేదిక రూపంగా సమర్పించబడతాయని, ఆరోజు కూలీల యొక్క అభిప్రాయాలను ఈజీఎస్ పథకం పైన తీసుకొని పరిష్కరిస్తామని నేరడిగొండ మండల ఎంపీడీవో రాజ్ వీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంత్ టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది.

## గురుకుల ఫలితాల్లో సత్తా చాటిన మాటేగాం గ్రామ బాలుడు

**భైంసా,ఏప్రిల్ 19,సూర్య మేజర్ న్యూస్**



భైంసా మండలం మాటేగాం గ్రామానికి చెందిన సూర్యవంశీ సాయినాథ్–గంగామణి దంపతుల కుమారుడు సూర్యవంశీ నిహాల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించిన గురుకుల ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచి సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా గురుకుల ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలుడుని సంస్కార్ పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్,గ్రామస్తులు అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ నామినేషన్ కదిలిన గులాబి శ్రేణులు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్.

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ



అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపు మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణం నుండి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి వెళ్లారు, అనంతరం పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే రోడ్డు షో కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటున్నారు అన్న సమాచారంతో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నూతన ఉత్సవంతో బయలుదేరారు, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్, కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు సుమారు 250 మంది కొప్పుల ఈశ్వర్ అన్న నామినేషన్ వేసే శుభ సందర్భంలో పెద్దపల్లి బయలుదేరారు. అనంతరం డాక్టర్ రాజా రమేష్ బాబు మాట్లాడుతూ.. మాజీ సింగరేణి కార్మికుడు, మాజీ మంత్రివర్యులు, ప్రజల మనిషి, ప్రాంతం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి, రాజకీయ ఆపార అనుభవం ఉన్న వక్తి కొప్పుల ఈశ్వర్ ను పద్దపల్లి ఎంపీ గా గెలిపించుకోవాలని ప్రజలందరినీ కోరారు. నాన పేరు చెప్పుకొని వచ్చిన వివేక్ వెంకట స్వామి ఐక్కడున్న ప్రజలకు చేసింది ఏమీ లేదు మరి ఇప్పుడు తాత పేరు చెప్పుకొని వస్తున్ననటు వంటి అవగాహన లేని వక్త గడ్డం వంశీ ఏమి చేస్తాడు ప్రజలు ఒక్క సారి ఆలోచించాలి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలను అమలు చేశారా లేద ప్రజలందరికీ తెలుసు, అన్ని గమనిస్తూనే ఉన్నారు. దళితుల పట్ల శాపంగా మారిన ఈ గడ్డం కుట్టుంబాని కచ్చితంగా ఓడించాలని పిలుపునిచ్చారు. మన కంచంలో అన్నం లాక్కొని తిన్నే వారిని ఏమంటారు..ఎంగిలి మెతుకులు తిని వారు అని అంటారు అలాగే ఎన్ని కొట్లున్న గడ్డం వివేక్ కుటుంబం ఇక్కొకరి ఎంగిలి మెతుకులు తిని వారేనని అన్నారు. ఎన్నో ఏండ్ల నుండి కాంగ్రెస్ పార్టీ కండువా పట్టుకొని వున్న వారి దగ్గర నుండి ఈరోజు డబ్బులతో సీట్లు తెచ్చుకొని అనేకమంది దళితుల రాజకీయ భవిష్యత్తును నాశనం చేస్తున్నారు అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో తరలి వచ్చినటువంటి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, గులాబీ జెండా వెన్నంటున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమం

**నిర్మల్ ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాలాజీవాడ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో నవగ్రహాల విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విగ్రహాలను భాజా భజంత్రీలతో, మహిళల మంగళ హారతుల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం యాగశాల ప్రవేశం, గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బెల్లంపల్లి స్ట్రాంగ్ రూమ్ కు చేరుకున్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్స్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:**



పార్లమెంటు ఎన్నికల నేపద్యంలో బెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బజార్ ఏరియా పాటశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు కంట్రోల్ యూనిట్స్, బ్యాలెట్ యూనిట్స్ శుక్రవారం సాయంత్రం చేరుకున్నాయి. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశాల మేరకు ,జిల్లా అడిషనల్ కలెక్టర్ బెల్లంపల్లి నియోజక వర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి.రాహుల్ ఆద్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రం నుంచి డీ జీ టీ వ్యాన్ లో భారీ పోలీస్ బందోబస్తు



మధ్య పార్లమెంటు ఎన్నికల్లో వినియోగించే ఏవీకంట్రోల్ యూనిట్స్ 283,బ్యాలెట్ యూనిట్స్ 283, వీ వీ ప్యాట్స్ 315 లను తీసుకు వచ్చారు. వీటిని అధికారులు స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పరిచారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్య,వన్ టౌన్ ఎస్సైలు ఏ సురేష్, బి రమేష్లు సంభందించిన అధికారులు ఎన్నికల సిబ్బంది స్ట్రాంగ్ రూమ్ లో వివిధ రాజకీయ పార్టీల నేతల పర్యవేక్షణలో భద్ర పరిచారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 19 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర యూనియన్ల జేఏసీ అధ్యక్షుడు మంద రవి కుమార్, ఆదేశాల మేరకు బెల్లంపల్లి, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో, శుక్రవారం సమావేశం నిర్వహించారు వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయినా ఆటో డ్రైవర్లు 40 మంది పైగా ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆటో డ్రైవర్లు ఉపాధి కూలిపోయి రోడ్డున పడ్డారని వారు అన్నారు, ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, 50 సంవత్సరాల దాటినా ఆటో డ్రైవర్లకు, గౌరవ పెన్షన్, మహాలక్ష్మి పథకం వల్ల ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్లకు 15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు ఇదివరకు ప్రభుత్వం ప్రకటించినట్టుగా ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని, ఆటో ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలకు, ఫిట్నెస్ ఫ్రీ గా, చేయాలని, ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి పార్లమెంటులో పోటీ చేస్తున్న అభ్యర్థులు మాకు స్పష్టమైన హామీ రాసి ఇవ్వాలని లేని పక్షంలో ఆటో డ్రైవర్ల ఐక్యత పార్లమెంటు ఎలక్షన్లో మేము మా నిరసనతో చూపిస్తామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ కట్ట రామ్కుమార్ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సౌకర్యార్థం త్రాగునీటి సరఫరాపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**




**జైనూర్, 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం త్రాగునీటి సరఫరాపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఆలోచన, ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. వేసవి దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు సైతం త్రాగునీరు అందించడంలో ప్రత్యేక పర్యవేక్షణ, చర్యలు చేపట్టడం జరుగుచున్నది. ఈ క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్




అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ త్రాగునీటి సమస్యలను గుర్తించి నివేదిక రూపొందించడం జరిగింది. కార్యచరణ ప్రకారం సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న ప్రత్యామ్నాయ చర్యలలో భాగంగా జైనూర్ మండలం డబోలి గ్రామపంచాయతీ పరిధిలోని షేక్ గూడ గ్రామంలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు గ్రామస్తురాలు సోయం రంభ బాయికి చెందిన బహిరంగ బావి నుండి గ్రామస్తులకు త్రాగునీరు అందించేందుకు 2 ఫ్లాట్ ఫామ్స్, 2 కె.ఎల్. సామర్థ్యం కలిగిన 2 సింటెక్స్ ట్యాంకుల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అందించిన సేవలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## అంబేడ్కర్ స్టడీసర్కిల్ ఏర్పాటు చేయాలని డీసీసీ అధ్యక్షుడికి వినతి

**నిర్మల్ ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యనగర్లో గల ప్రభుత్వభూమిని కొందరు వ్యక్తులు అక్రమిస్తున్నారని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆరోపించారు. అందులో నిరుద్యోగులకు ఉపయోగపడేలా అంబేద్కర్ స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు భక్తుల రంజిత్ కొంతం, గణేష్ కత్తి, నవీన్, భూమేష్, తదితరులు ఉన్నారు.



సూర్య www.suryaa.com



## నూతన ఆవిష్కరణలతో విద్యార్థులు ముందుకు రావాలి
### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి19, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో ముందుకు రావాలని, వేసవి సెలవుల్లో జిల్లా సైన్స్ కేంద్రంలో విజ్ఞాన శాస్త్రాలపై ఏర్పాటు చేసిన ఉచిత సైన్స్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో వేసవి శిక్షణ శిబిరాల



సంబంధించి గోడప్రతులు, కరపత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి గుగ్గిళ్ళ సత్యం, జిల్లా సైన్స్ అధికారి మధుబాబులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సైన్స్ కేంద్రం, జిజ్ఞాస సంచార ప్రయోగశాల ద్వారా జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు కూడా విజ్ఞానాన్ని పంచుతూ, శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు చేరువ చేయడం జరుగుతుందని, వేసవి సెలవులలో విద్యార్థుల విజ్ఞాన తృష్ణతో భావి ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దేందుకు గత 4 సంవత్సరాలుగా సైన్స్ కేంద్రం ద్వారా వేసవి సైన్స్ శిక్షణ శిబిరాన్ని కొనసాగించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఈ నెల 26వ తేదీ నుండి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు గూగుల్ ఫారంను ఈ నెల 22వ తేదీలోగా పూర్తి చేసి, శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపే నూతన ఆవిష్కరణలు రూపొందించాలని అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో 100మంది విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గల జిల్లా సైన్స్ కేంద్రంలో ఈ కార్యక్రమం పూర్తి ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9849550200 నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీనేక్స్ సీడ్స్ కంపెనీ వారి చిట్టిపొట్టి సన్నాలు
### - పై ఫీల్డ్ డే. ఇటిక్యాలలో

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

రైతన్నలు రోగాలను తట్టుకొని అధిక దిగుబడి రావాలంటే చిట్టిపొట్టి సన్నాలు చాలా ఉపయోగ కరంగా ఉంటాయని జీనెక్స్ సీడ్స్ కంపెనీ ప్రతినిధి రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామంలో వేముల రాజగురువయ్య రైతు పొలంలో జీనేక్స్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో చిట్టి పొట్టి అనే సన్న రకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. రైతులు పెద్ద ఎత్తున వచ్చి సందర్శించి మంచి మేలయిన సన్న రకమని తెలిపారు. చిట్టి పొట్టి సన్న రకం పలు రోగాలను తట్టుకొని అధిక దిగుబడినిస్తుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ఫీల్డ్ స్టాఫ్ కరుణాకర్, రాజేష్, డిస్ట్రిబ్యూటర్ బాలాజీ సంతోష్ ఏజెన్సీస్, బొల్లం సందీప్ పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి
### - ఎన్నికల వ్యయ పరిశీలకులు జాదావార్ వివేకానంద

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు జాదావార్ వివేకానంద అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదిలాబాద్, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఆదిలాబాద్



పార్లమెంట్ పరిధిలో (ఎఫ్ .ఎస్ టీ)స్క్వాడ్ టీంలు, వీడియో వివింగ్ టీం లు (వీ.వీ.టీ), స్టాటిస్టిక్స్ సర్వేలెన్స్ టీంలు (ఎస్.ఎస్.టీ) సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వివిధ రకాల బృందాల పనితీరుకు సంబంధించిన వివరాలు, స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం, ఇతర వస్తువులకు సంబందించిన వివరాలను జిల్లాల వారీగా సమీక్షించారు. అన్నిరకాల రిపోర్టులను సమయానికి పంపాలని తెలిపారు. రోజువారీ రిపోర్టులు తయారు చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్ లోని వీడియో సమావేశ హాలు నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అన్ని రకాల టీమ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు సీ విజిల్ యాప్ లో అయిదు ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని తెలిపారు. ఇప్పటివరకు 1 కోటి 19 లక్షల వరకు నగదును స్వాధీనం చేసుకున్నమని అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతీ చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పటి వరకు 16,089 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నమని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ఈ డీ ఎం నదీం, ఎన్నికల సూపరిండెంట్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ రికవరీ..తిరిగి యజమానికి అప్పగించిన మందమర్రి ఎస్ఐ

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్.**

సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ అప్లికేషన్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ను గుర్తించి ఫోన్ యజమానికి అప్పగించిన మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్. వివరాల్లోకి వెళితే గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఎంపటి అరవింద్ కుమార్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పొరపాటున తన మొబైల్ ఫోన్ ఎక్కడో పడిపోయిందని, సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదు నమోదు చేయగా, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి బాధితుడికి మందమర్రి పోలీసులు చారవాని ని శుక్రవారం అప్పగించారు. ఈ సందర్భంగా పోయిన తన మొబైల్ ని గుర్తించి తనకు అప్పగించినందుకు బాధితుడు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ ఎవరైనా వారి సెల్ ఫోన్ పోగొట్టుకున్నా, చోరికి గురైనా అట్టి ఫోన్ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని, మీ సేవ కేంద్రాల్లో గాని సిఈఐఆర్ పోర్టల్ https//www.celr.gov.in లో ఫిర్యాదు నమోదు చేసినట్లైతే, తమ మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. 2023 జనవరి 1 వ తారీకు నుండి నేటివరకు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 61 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా పోయిన మొబైల్ ఫోన్లను వెతికి పట్టడంలో ముఖ్య పాత్ర పోషించిన మందమర్రి టెక్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు.




## సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టి వ్యక్తి పై కేసు నమోదు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ యువత జనం కోసం గ్రూప్ కు సంబంధించిన సోషల్ మీడియాలో గ్రూప్ అడ్మిన్ ఎర్రబెల్లి రాజేష్ అనే వ్యక్తి అసభ్యకరమైన పోస్టులు పెట్టి పాత్రికేయులను ఇబ్బందికి గురి చేసిన రాజేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. చట్టం దినపత్రిక విలేఖరి దండు సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రానున్న లోక్




సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల వారు పోలీస్ వారికి సహకరించాలని, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు పాటించి శాంతి పూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని, అనవసరంగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టి , రాజకీయ పార్టీల మధ్య గొడవలు పెట్టే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ నామినేషన్ దాఖలు
### -పెద్ద ఎత్తున మందమర్రి నుండి తరలిన నాయకులు,ప్రజలు

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్.**

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ బి ఫారం అందజేయడంతో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. పెద్దపల్లి పట్టణంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే లు దుర్గం చిన్నయ్య, కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి లతో కలిసి కొప్పుల ఈశ్వర్ రెండు దస్త్రాలు దాఖలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో చెన్నూరు మాజీ శాసనసభ్యులు, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, దాసరి ఉషా లు మాట్లాడుతూ బీఆర్ఎస్ రైతు పక్షపాతి ప్రభుత్వమని, బీఆర్ఎస్ పాలనలో ప్రతి గ్రామం సస్యశ్యామలం అయిందని పెద్దపల్లి ఎంపిగా స్థానికుడైన ఈశ్వర్ ను గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పెద్దపల్లికి వివేక్ కుటుంబం చేసింది ఏమీ లేదని, ఒక్క ఫ్యాక్టరీ కూడా పెట్టలేదని, వంశి గెలిస్తే మరుసటి రోజు నుండే పెద్దపల్లి నియోజకవర్గంలో కనిపించడని ఆరోపించారు. రైతులకు కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని తెలుపుతూ ప్రతి గ్రామం నుండి పోస్ట్ కార్డు ఉద్యమం చేపడతామని తెలిపారు. బీఆర్ఎస్ గెలిస్తే తెలంగాణ అస్తిత్వం నిలబడుతుందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జంగిలి రవీందర్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణం నుండి భారీ ఎత్తున బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా, టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

